నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
మంగళవారం | మే 28, 2024 | www.navatelangana.com

ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి



నవ తెలంగాణ - మహమ్మదాబాద్

ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని మంగంపేట్ గ్రామం లో చోటుచేసుకున్నది. మహమ్మదాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.సోమవారం ఉదయం 8 గంటలకు మృతురాలు హన్వాడ మండలం వేపూర్ గ్రామానికి చెందిన అంజిలమ్మకూతురు కృష్ణవేణి, ఇద్దరు మనవరాలు తో కలిసి మొకర్లబాద్ వెళు తుండగా మార్గమధ్యలో మొకార్లబాద్ వెళ్తున్న ట్రాక్టర్, డ్రైవర్ శ్రీను ట్రాక్టర్ ఆపి నలుగురిని ఎక్కించుకొని అతివేగంగావెళ్లడంతో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిందన్నారు.ఇందులో అంజిలమ్మ అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు.మిగతా ముగ్గురిని గాయాలు అయ్యాయని పెర్కొన్నారు. గాయాలైనా ముగ్గురు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతురాలి కొడుకు మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

నేడే "బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి ....గ్రంథావిష్కరణ

మహబూబ్‌నగర్ : తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, తెలంగాణ జాతి వైతాళికులు, ప్రసిద్ధ పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం " బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి" గ్రంథావిష్కరణ చేయనున్నట్లు పాల మూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గల మెట్టుగడ్డలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లో ఉదయం 10 గంటలకు ఈ గ్రంథాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, గ్రంథావిష్కర్తగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభాధ్యక్షులగా ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి, గౌరవఅతిథిగా జిల్లా పరిషత్ ఛైర్మన్ సల్గుటి స్వర్ణసుధాకర్ రెడ్డి, విశిష్ట అతిథిగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఆత్మీయ అతిథులుగా గ్రంథ సంపాదకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు డా. గంటా జలంధర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రజావాణికి 15 ఫిర్యాదులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ తెలియజేసి అర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబం ధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ఈరోజు మొత్తం 15 దర ఖాస్తులువచ్చినట్లు వెల్లడించారు.సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు.

మోస్తరు.. వర్షం.. రైతన్న హర్షం



నవతెలంగాణ బాలానగర్

ఆదివారం కురిసిన ఓ మోస్తరు వర్షానికి రైతులు సోమవారం విత్తనాలు సాగు చేస్తున్నారు. గత సంవత్సరం ఇదే మాదిరిగా తొలకరి పలకరింపుతో రైతులు విత్తనాలు సాగు చేస్తే సరి అయిన వర్షాలు కురుయకపోవటంతో మొలిచిన ములకల సహితం ఎండకు ఎండిపోయాయి. ఈ సంవత్సరము కూడా రోహిణి కార్తిలో విత్తనాలు విత్తుకుంటే అధిక దిగుబడి వస్తాయని రైతుల నమ్మకం దీంతో రైతులు డాక్టర్ల సహాయం ద్వారా కాడెద్దుల సహాయం ద్వారా విత్తనాలు విత్తుకుంటున్నారు. మార్కెట్లో అనుకున్న మాదిరిగా విత్తనాలు లేకపోవడంతో రైతులు తాము తయారు చేసుకున్న విత్తనాలని ఎత్తుకుంటున్నట్లు తెలిపారు.

విద్యాభివృద్ధికి పల్లెర్ల హనుమంతరావు కృషి

- పలువురు కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాకు చెందిన పల్లెర్ల హనుమంతరావు రెవెన్యూ శాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పల్లెర్ల హనుమంతరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో విద్యాసంస్థలకు స్థాపన కోసం పల్లెర్ల హనుమంతురావు చేసిన కృషిని మరవలేమని అన్నారు. అనంతరం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నెహ్రూ ఆశయసాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, సీనియర్ నాయకులు ఎన్పీ.వెంకటేశ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు రాములు యాదవ్, ఫహీమ్, అజ్మత్ అలీ, నాగరాజు, కిషన్ నాయక్, మాధవ రెడ్డి, అక్బర్, అంతయ్య, జహీర్, షేక్ బాబు మియా, వెంకటలక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్లో భారత్ గ్యాస్ కొరత

- ఇబ్బందుల్లో వినియోగదారులు
- మూడు నెలల నుంచి నిలిచిపోయిన భారత్ గ్యాస్

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం గృహవినియోదారుల కోసం వంట చెరుకు లేక గ్యాస్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం బాలానగర్లో భారత్ గ్యాస్ సరఫరా మూడు నెలల నుండిచి నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని భారత్ గ్యాస్ వినియోగదారులు తెలిపారు. భారత్ గ్యాస్ సబ్ డీలర్ ఇబ్బందుల వలన మూసివేయడంతో భారత్ గ్యాస్ డీలర్ మహబూబ్‌నగర్ హైదరాబాదు నుంచి తెచ్చి సరఫరా చేస్తామని చెప్పారే తప్ప సరఫరా చేయకపోవడంతో వినియోగదారులు సభ్యులందరూ ఆందోళన చెందుతున్నారు. హెచ్.పీ గ్యాస్ మార్చుకోవడానికి ఇండియన్ గ్యాస్ మార్చుకోవడానికి ఈ భారత్ గ్యాస్ గతంలో ఉజ్వల గ్యాస్, గృహలక్ష్మి గ్యాస్ కింద సరైందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఇండియన్ గ్యాస్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలు భారత్ గ్యాస్ వినియోగించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా భారత్ గ్యాస్ డీలర్లు బాలానగర్ లో ఉన్న భారత్ గ్యాస్ వినియోగదారులకు సరఫరా చేయాలని వారు కోరారు.



ప్రమాద మంచున

ఉమామహేశ్వర కొండలు

- 450 ఫీట్ల ఎత్తులో ఉమామహేశ్వర దేవాలయం
- ఉమామహేశ్వరానికి పైన మరో 500 ఫీట్లలో కొండలు
- ప్రతి ఏటా కొండలు కదిలి దేవాలయ ఆవరణలో పడుతున్న వైనం
- రివిట్మెంట్ కోసం గతంలోనే 50 కోట్లు అడిగిన దేవాలయ సిబ్బంది
- ప్రభుత్వం నుంచి స్పందన కరువు
- వర్షాకాలంలో కొండలు పడిపోయే అవకాశం
- ఐరన్ జాలీలు వేయించాలి: ఉమామహేశ్వర దేవాలయం ఈఓ శ్రీనివాసరావు







నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

1232 సంవత్సరంలో అప్పటి కాకతీయ రాజులు శ్రీశైలం ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర కొండల దగ్గర దేవాలయాన్ని నిర్మించారు. పైన విస్తారమైన కొండలు కలిగిన గుహల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మించారు. కింది నుంచి కొండల పైభాగం వరకు 950 ఫీట్ల ఎత్తు ఉంటుంది. నల్లమల లోనే అత్యంత ఎత్తైన ప్రాంత మని చెప్పవచ్చు. 1956 లో శ్రీశైలం నుండి విడి పోయి ఇక్కడ స్వతంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాకతీయులు ఈ ప్రాంతాన్ని వరంగల్ లో ఉంటూ సామంతరాజ్యంగా పరిపాలన సాగించేవారు. రాణి రుద్రమదేవి ప్రతాపరుద్రుడు. భూపాల దేవుడు వంటి వారు ఈ ప్రాంత అభివద్ధికి కషి చేశారని తెలుస్తోంది. ఉమామహేశ్వర దేవాలయానికి శ్రీశైలం మద్దిమడుగు మల్లెల తీర్థం లొద్ది సలేశ్వరం వెళ్లే యాత్రికులు ఇక్కడికి వచ్చి పోతుంటారు. టూరిజంశాఖ వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొంత అభివద్ధి చేశారు. మహబూబ్నగర్ కర్ణాటక హైదరాబాద్ నల్లగొండ రైచూర్ నుంచి ప్రతిరోజు రెండు వేలకు పైగా యాత్రికులు వచ్చి పోతుంటారు. ఉమామహేశ్వరం కొండలు పై బాగాన ఉంటే మధ్యలో దేవాలయం ఉంటుంది. కొండ శిఖరం నుంచి చిన్న రాయిపడినా అత్యంత ప్రమాదకరంగా ఉంటుంది. కొండల్లో వెలసిన దేవాలయం చూస్తే మనలో తెలియని భయం నెలకొంటుంది. రాళ్లు ఊడి పడే అవకాశాలు మనకు కనిపిస్తాయి. రాళ్లను రెవిట్మెంట్ ద్వారా గాని లేక ఐరన్ జాలిలు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం రివీట్ మెంట్ ఐరన్ జాలిల కోసం ప్రతిపాదనలు పంపారు. విజయవాడ కనకదుర్గ మాదిరిగా జాలీలు ఏర్పాటు చేస్తే ప్రమాదం తప్పుతోంది.200 కోట్లు ఖర్చు చేస్తే ప్రమాదరహిత ప్రాంతంగా మారుతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేవాలయాలను సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం పది సంవత్సరాలు దాటిన రెవిట్మెంట్ జాలీలను ఏర్పాటు చేయలేదన్నారు. అత్యంత ప్రమాదకరమైన కొండలు ఊడి పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ముఖ్యంగా కొండ పై భాగాన సందులలో మొక్కలు పెరిగి పెద్దవి అవుతున్నాయి. చెట్ల వేర్లు బండలను వేరు చేయడం ద్వారా కింద పడిపోతున్నాయి. వర్షాల వల్ల సైతం వాళ్లు పగిలిపోతున్నాయి. ప్రభుత్వం వెంటనే నివారణ చర్యలు తీసుకోకపోతే యాత్రికులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.




ఇక్కడికి రావాలంటేనే భయమేస్తుంది

నేను ప్రతి సంవత్సరం ఉమామహేశ్వర దేవస్థానానికి వస్తుంటాను. ఇక్కడ ప్రకతి పరంగా ఆహ్లాద కరమైన వాతావరణం ఉంటుంది. అయితే కొండ చర్యలు చూస్తే భయమేస్తుంది. రాళ్ల పడితే ప్రాణాలు పోతాయి. ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని దేవస్థానానికి రావలసిన దుస్థితి ఉంది. భక్తులకు భరోసా కలిగే విధంగా దేవాలయ ప్రాంగణాన్ని భద్రత ఉండేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

శంకర్ యాత్రికులు హైదరాబాద్

950 పీట్ల ఎత్తైన కొండలు... ఆకాశాన్ని తాకే భారీ వక్షాలు ఉమామహేశ్వర ప్రాంతమంతా వేసవిలోనూ వర్షపు జల్లులు కురిసే ప్రాంతం. ఎత్తైన కొండలు తేనే తుట్టేలాగా అత్యంత ప్రమాదకరంగా మనకు కనిపిస్తాయి. 2018లో ఒకసారి కొండ చేరియాలు విరిగిపడి రోడ్డుపై పడ్డాయి. అర్ధరాత్రి కావడంతో ప్రమాదం తప్పింది. ప్రతి సంవత్సరం కొండ శిఖరం నుంచి రాళ్లు పడుతూనే ఉంటాయి. కొన్ని కొండలు అయితే నెర్రెలు వచ్చి ఎప్పుడు ఊడి పడతాయో తెలియని భయాందోళన పరిస్థితులు ఉన్నాయి. దేవాలయ సిబ్బంది ఇప్పటికే ప్రమాదాన్ని పసిగట్టి ఐరన్ జాలీల కోసం నిధులు విడుదల చేయాలని కోరినా ఇప్పటివరకు స్పందన లేదు. ఇప్పటికైనా అత్యంత రద్దీగా ఉండే ఉమామహేశ్వర ప్రాంతానికి వచ్చే యాత్రికులను కాపాడడానికి ప్రమాద చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.



ఐరన్ జాలీలు చేయించాలి

దేవాలయం పైభాగన కొండల నుంచి రాళ్లు పడకుండా ఇనుపకంచెల నిర్మాణం చేయాలి. ఐరన్‌తో జాలీలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు చోటుచేసుకోవు. విజయవాడ కనకదుర్గ దేవాలయం దగ్గర ఉన్న ఐరన్ జాలిల మాదిరిగా ఇక్కడ ఏర్పాటు చేయాలి. గతంలోనే జాలీల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాం.ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్ణయం రాలేదు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఒక టూరిజం మాదిరిగా ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీనివాసరావు ఈవో ఉమామహేశ్వర దేవాలయం

మైనారిటీ మతోన్మాదం రెండు ప్రమాదమే

- సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను ప్రారంభం
- సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మొత్తం మైనారిటీ మతోన్మాదం రెండు ప్రమాదకరమని సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్,సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్ రాంరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ మత ఉన్మాదంను ఓడించాలని బోధించారు.దేశంలో మతోన్మాదం విశృంకలంగా పాలకవర్గాలే పెంచి పోషిస్తున్నా యన్నారు. దానికి ప్రత్యామ్నాయం భావజాల రంగంలో విస్తృత పోరాటం జలపాలన్నారు. సైదాంతిక అంశాలను పార్టీ సభ్యులు కార్యకర్తలు అధ్యాయనం చేయాలన్నారు. మైనారిటీ మతోన్మాధం రెండు ప్రమాదమేనని ఆయన శ్రేణులను తెలిపారు. మైనార్టీ ప్రజలను ద్వితీయ పౌరులుగా ఉండాలని స్వయాన ప్రధానే మాట్లాడడం అహస్యస్పదమన్నారు. రెండోవైపున అభివృద్ధి పైన చర్చ కాకుండా అబద్దాలపైనే చర్చ జరిగే రకంగా పాలకవర్గమైన బీజేపీ వ్యవహరించిందన్నారు. దేశానికి కావాల్సింది మానవత్వమే కానీ మతతత్వం కాదని తెలిపారు.ప్రజలు ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు మత ఉన్మాదానికి వ్యతిరేకంగా సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో ప్రత్యామ్నాయ భావజాల ప్రచారం చేపట్టాలని ఆయన కోరారు.దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ,కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా విస్తృత పోరాటాలు చేపట్టాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ ,జిల్లా నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ, చంద్రకాంత్ ,రాజ్ కుమార్ ,వేణు , జగన్ మోహన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు అండగా నిలవాలి..

- కంటోన్ పల్లిలో మల్లేష్ గౌడ్

కుటుంబానికి రూ. 17500 ఆర్థిక సాయం అందజేత..

నవ తెలంగాణ వెల్దండ

ఆపదలో ఉన్న గౌడ కుటుంబాలకు అండగా నిలిచేందుకు ముందుకు రావాలని గౌడ సంఘం మండల నాయకులు బాలస్వామి గౌడ్, జంగయ్య గౌడ్, తీర్పతయ్య గౌడ్ అన్నారు. మండలంలోని కంటోనిపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం మృతి చెందిన కేశమోని మల్లయ్య కుటుంబాన్ని గౌడ సంఘం నాయకులు పరామర్శించి , సంఘం తరుపున రూ .17,500 ఆర్థిక సాయం అందజేసి సోమ వారం కుటుంబాన్ని పరామ ర్శించిన ఓదార్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు మట్ట అంజయ్య గౌడ్, యాదయ్య గౌడ్ గుండాలు గౌడ్ లింగయ్య గౌడ్ మట్ట జంగయ్య గౌడ్ గౌని బాలయ్య గౌడ్, హరీష్ గౌడ్, నాగేష్ గౌడ్ పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థుల అర్థిక సహాయం..

2002-03 సంవత్సరంలో వెల్దండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తమతోపాటు పదవ తరగతి పూర్తి చేసిన కేశవమోని మల్లయ్య గౌడ్ కుటుం బానికి రూ . 32వేల ఆర్థిక సహా యాన్ని అందించి కుటుం బానికి అండగా ఉంటానని తోటి మిత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోటలక్ష్మి , సైదమ్మా లక్ష్మణస్వామి, అమర నాథ్ యాదవ్ , ఖాజా , శ్రీశైలం గౌడ్, మధు,దినేష్ ,వెంకటేష్, రాజు, నాగరాజు తదిరులు ఉన్నారు.

నాడు ఆటో డ్రైవర్లు.. నేడు పాన్‌షాప్ ఓనర్లు



బాలానగర్ : తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కోసం ఆరు సూత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది మహిళలు కు ఉచితంగా బస్సు ప్రయాణం చెప్పటంతో మహిళా ప్రయాణికులతో సహా బస్సులో ప్రయాణించటం తో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారు. మా పరిస్థితి ఏమిటి అని ప్రభుత్వానికి విన్నపించుకున్న ఫలితం శూన్యం. కొంతమంది ఆటో డ్రైవర్లు ఆటోలను అమ్ముకొని ఇతర పనులకు వెళుతున్నారు. కొంతమంది గత్యంతరం లేక ఆటోలు నడుపుతున్నారు. ప్రయాణికుల కోసం ఆటో డ్రైవర్లు వేచి చూస్తున్నారు కానీ నాడు రైల్లో వెళ్లే ప్రయాణికులంతా ఉచిత ప్రయాణముతో బస్సుల్లోనే వెళు తుండటంతో ఆటో డ్రైవర్లు ప్రయాణికుల కోసం పడిగపులు కాస్తున్నారు. నేడు గుట్కా నిషేధం చేయటంతో రోడ్డున పడబోతున్న పాన్ షాప్ ఓనర్లు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గుట్కా తయారీ అమ్మటం నిషేధించడతో పాన్ షాప్ ఓనర్లు పాండ్ డబ్బాలు వదిలివేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నారు. అయితే తెలుగు రాష్ట్రాల వారి కంటే ఇతర రాష్ట్రాల వారే ఎక్కువగా గోవా. పాన్ మసాలా. తంబాగ్ పలు మత్తు పదార్థాలను సేవిస్తారు. ఇప్పుడు వాటిని రద్దు చేయడంతో పాన్ షాపులను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని పాన్ షాప్ యజమానులు అంటున్నారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ పార్టీ ..
యువ నాయకుడు కల్వరాల్ల నరసింహ



నవతెలంగాణ - వీపనగండ్ల

హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో వీపనగండ్ల మండలంలోని కల్వరా ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుడు కలవరాలు నరసింహ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో టీడీపీలో ఉన్నప్పుడు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, రేవంత్ రెడ్డి మిత్రమండలి రాష్ట్ర కమిటీ సభ్యులుగా నరసింహ పని చేయడం జరిగింది. ఆ సన్నితంతో సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంబడి అపాయింట్మెంట్ ఇచ్చి కలిశారని, అపాయింట్మెంట్ ఇచ్చినందుకు నరసింహ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజావాణికి 11 ఫిర్యాదులు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 11 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారుల సమస్య లను విని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 11 ఫిర్యాదులు అందాయని, భూ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు నాలుగు, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు నాలుగు, భార్యాభర్తల కు సంబంధించిన ఫిర్యాదులు మూడు అందాయని తెలిపారు.

ప్రభుత్వ పనులకు..
ఇసుకను అందుబాటులో ఉంచాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవ తెలంగాణ - వనపర్తి

గృహ నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యా హ్నం ఐ.డీ. ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్లో మన ఇసుక వాహనంపై జిల్లాస్థాయి కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఇసుక మాఫియా లేకుండా చేసేందుకు పంచాయతీ సెక్రటరీ నుంచి అనుమతి పొందిన గృహ నిర్మాణాలకు, ఇంజినీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగు తున్న ప్రభుత్వ నిర్మాణ పనులకు నాణ్యమైన ఇసుకను ప్రభుత్వ ధరకు సరఫరా చేసేవిధంగా తహశీల్దార్లు వే బిల్లు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వే బిల్లులు ఇవ్వాలని, అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజినీరింగ్ శాఖలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్ర మాలకు ఎంతమేరకు ఇసుక అవసరం ఉందో జిల్లా యంత్రాంగానికి దర ఖాస్తు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అక్రమ ఇసుక తరలింపు పై రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, ఏ.డీ.మైన్స్ పీ. శ్రీనివాస్, తహసీల్దార్ కిషన్ నాయక్, జూమ్ యాప్ ద్వారా తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంలో ఉండాలి..

యువత మాదక ద్రవ్యాల వినియోగం, చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా కళాశాలలు ప్రారంభమయ్యే నాటి నుంచి అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐడీ.ఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జూమ్ మీటింగ్ ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో విద్యా సంవ త్సరం ప్రారంభం అవుతుందని, అడ్మీషన్లు పూర్తయిన వెంటనే కళాశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు ఒక ప్రత్యేక నోడల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా తగు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గంజాయి సాగు అయ్యే ప్రమాదం ఉందని, దీనిని అరికట్టేందుకు వ్యవసాయ, అటవీ శాఖ, పోలీస్ శాఖ ద్వారా సమిష్టిగా నిఘా ఉంచాలని ఆదేశించారు. సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబంధు రద్దు చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, తహసిల్దార్ కిషన్ నాయక్, జూమ్ ద్వారా అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ ఆర్డీఓ పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ తసీతారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి శిక్షణ తరగతులు

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ - పానగల్

సీపీఐ(ఎం) పార్టీ బలోపేతం కోసం సీపీఐ(ఎం) పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పేర్కొన్నారు. సోమవారం పాన్గల్ మండలం రేముద్దుల గ్రామంలో సీపీఐ(ఎం) పానగల్ మండల్ స్థాయి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులను జీ. వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. మొదటిరోజు వర్తమాన రాజకీయాల అంశంపై, దేశ పరిణామం అంశంపై ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో జరుగు తున్న పరిస్థితులపై సీపీఐ(ఎం) పార్టీ పాత్ర ఈ విధంగా ఉండాలని కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మతోన్మాదం , బీజేపీ ప్రజావ్యతిరేక విధానాల్ని ఎండగడుతూ కార్మిక , రైతుల , నిరుద్యో ఉద్యోగ భద్రత కాపాడుకోవాలని ఉద్దేశ్యంతో పాన్గల్ మండల స్థాయి సీపీఐ(ఎం) పార్టీ సభ్యులకు శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో మతోన్మాదం పేరుతో బీజేపీ చిచ్చుపెట్టి దేశాన్ని నాశనం చేస్తుందన్నారు. కార్మిక , రైతుల చట్టాలకు వ్యతిరేకంగా బీజేపీ పని చేస్తుందన్నారు. బీ. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రధాన మంత్రి సభలో మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తుందని అన్నారు.కార్మిక చట్టాలను కాలరాస్తున్న బీజేపీని ఎదురుకోవడానికి సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం సీపీఐ(ఎం) పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు ప్రజలను చేతనవంతులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏం. బాల్యనాయక్ ,పాన్గల్ మండల కమిటీ సభ్యులు భగత్ , ఏం వెంకటయ్య, భాస్కర్ , ఆర్. నిరంజన్ , బాల్‌రాజ్ గౌడ్ , జములయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - వనపర్తి

వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు ఉదయం 8 గంటలలోపు క్షేత్ర స్థాయికి వెళ్లి పనులను పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న నరేగా పనులతో పాటు, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి జాబితా తయారు చేసి డీఆర్డీఓ కు సమర్పించాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓల, ఎంపీఓలు వారంలో ఐదు గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ అన్ని రకాల రికార్డులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఇన్స్పెక్షన్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇన్చార్జీ డీఆర్డీఓ నాగేంద్రం, జెడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



నవ తెలంగాణ - క్రిష్టా

మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తనిఖీ నిర్వహించారు, వ్యాపారుల గోదుమలో ఎరువుల నిల్వల రికార్డులు మరియు బిల్ బుక్కులు పరిశీలించడం జరిగింది. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిగితే కఠిన చర్యలతో పాటు, పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. విత్తన డీలర్లకు విత్తనాలు పర్మిషన్ ఉన్న కంపెనీ నుండి మాత్రమే తెలుసుకోవాలని తెల్పడం జరిగింది. ఈ సందర్భంగా షాప్ డీలర్లు షాప్ పేరు మరియు డోర్ నెంబర్, సీడ్ లైసెన్సు, ధరల పట్టిక రైతులకు కనపడేవిధంగా పెట్టాలని సూచించారు, అలాగే బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు నిషేధిత విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, సందర్భంగా వారి వెంట మండల వ్యవసాయాధికారి సుదర్శన్ గౌడ్ ఉన్నారు.

చెక్కు అందజేత



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు ఉమ్మడి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన అంకె కురుమయ్య ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అంకె కురుమయ్యకు భార్య ఇద్దరు కుమార్తెలు పేదరికంలో ఉన్న సంగతి తెలుసుకొని పెబ్బేరు సింగిల్ విండో పాలకవర్గం చైర్మన్ గౌని కోదాండ రాంరెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్స్ ,మానవత దృక్పథంతో బాధిత కుటుంబానికి సోమవారం పెబ్బేరు సింగల్ విండో కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కును అందజేశారు. మళ్లీ రేపటి సీజన్లో మరొక లక్ష రూపాయలను అంకె కురుమయ్య కూతురులపై ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటిపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమయ్య, ఎస్సీ సెల్ నాయకులు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండె నొప్పితో.. కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి పట్టణ మూడో వార్డుకు చెందిన ఆనంద్ సాగర్ అనే హెడ్ కానిస్టేబుల్ గుండె నొప్పితో మృతి చెందాడు. జిల్లా అధ్యక్షులు చీరల చందర్ ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు మన ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ ,ఉపాధిపై యువత
ముందుచూపుతో నడవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - పెబ్బేరు

యువత ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం ప్రయత్నం చేస్తూనే వారి సొంత కాలపై నిలబడేందుకు కావలసిన ఉపాధి మార్గాలను ఎంచుకొని భవిష్యత్‌లో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఉప్పల ప్రవీణ్ కుమార్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బావార్చి హోటల్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఉద్యోగాలను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూనే స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాలను ఎన్నుకొని భవిష్యత్‌లో రాణించాలని అన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ను సందర్శించి స్కానింగ్ సెంటర్ ను ఆస్పత్రిలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, గుమ్మడం వెంకట్రాంరెడ్డి, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవ తెలంగాణ - క్రిష్టా

క్రిష్టా మండలకేంద్రంతో పాటు మండలంలోని తంగడిగి సబ్ స్టేషన్ పరిధిలోని తంగడి, కృష్ణ, కుసుమూర్తి గురజాల, ఐనాపూర్ చేగుంట, హిందూపూర్, కూస్నీ గ్రామాలలో మంగళవారం(28న) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కృష్ణ మండల ఏఈ ధర్మ తేజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మతుల నిమిత్తం, విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి పలువురు నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. సోమవారం పెద్దమందడి మం డలం చిన్న మందడి మండలాలను ఆయన సందర్శించారు. చిన్న మందడి మండలం ప్రస్తుత మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి మన ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఉపాధి కూలీల డబ్బులు చెల్లించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - క్రిష్టా

పెండింగులో ఉన్న ఉపాధి హామీ కార్మికులకు రెండు నెలల పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ .వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన క్రిష్టా మండలం గుడేబల్లూరు గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజునూరు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ బొల్ల దేవప్ప వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు వారంవారం కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని , ఈ కేంద్ర ప్రభుత్వం పని ప్రారంభమై 3నెలల గడుస్తున్న కూలీలకు వారం వారం కూలి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం శరీరం చేయడానికి పూనుకుందని, మార్పులు తెచ్చి రాబోయే రోజుల్లో ఉపాధి హామీ చట్టాన్ని మొత్తం తీసి వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అన్నారు. గతంలో వారం వారం డబ్బులు వచ్చేది ఇప్పుడు నెలలు గడిచినా రావడం లేదు గడ్డపార మొనకు వాటర్‌కు డబ్బాలు వచ్చేది ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు. ఏమన్నా దెబ్బలు తగిలితే ప్రథమ చికిత్సకు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండదని, పనిముట్లు ఇచ్చి 15 సంవత్సరాలు దాటిన నేటికీ కొత్తవి ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దూరపు ప్రయాణ ఛార్జీలు చెల్లించాలని, లేదా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా కూలీలను పని ప్రదేశానికి తీసుకెళ్లి తీసుకురావాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ. 800లు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి కూలికి క్రమం తప్పకుండా పని కల్పించాలన్నారు. ఈ నెలలోపు కూలీ డబ్బులను చెల్లించాలని , లేనిచో ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యలన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు .

జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళి





నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధుడని, ఆ మహనీయుని వర్ధంతి ని జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. మన ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారని వనపర్తి లో ఉన్న బంగ్లాను రాజుల ఆధీనంలో నుంచి 1959 అక్టోబర్ 11న విద్యార్థులకు అనుగుణంగా పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశారని అన్నారు. 1929లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారని, బ్రిటిష్ వారి నుంచి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చారని, 1930లో భారత రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించారని, 1937లో పావిన్షియల్ ఎన్నికల్లో లౌకిక దేశ రాజ్యం ఆలోచనను ప్రోత్సహించారని, ఎన్నికలను కైవసం చేసుకోవడానికి అనేక ప్రావిన్సులలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారన్నారు. 1946 అక్టోబర్లో కొంత సంకోచంతో అతని ప్రభుత్వంలో చేరడంతో నెహ్రూ 1946 సెప్టెంబర్ లో భారతదేశానికి తాత్కాలిక ప్రధానమంత్రి అయ్యారని 1940లో దేశ ప్రధానమంత్రి ఎన్నికై 17 ఏళ్ల పాటు పదవిలో కొనసాగారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , వనపర్తి నియోజకవర్గం వైస్ చైర్మన్ , మున్సిపల్ కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు యాదవ్ ఆధ్వర్యంలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి జీ. చిన్నారెడ్డి హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అసమానతలు తొలగించడానికి అనేక వ్యవస్థలను సమన్వయం చేశారన్నారు. వారికీ వనపర్తి జిల్లాకు మంచి సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. భూదాన ఉద్యమం జరుగుతున్న సమయంలో పానగల్ మండలం మాధవరావు పల్లి గ్రామం లో విను బాబుతో కలిసి నెహ్రూ పాల్గొన్నరని వనపర్తి పట్టణానికి పాలిటెక్నిక్ కాలేజీని మార్చాలని ఆయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం జైలుకెళ్ల బ్రిటిష్ కబంధ హస్తాల నుంచి దేశాన్ని విముక్తి చేసిన నాయకులని , దేశ స్వతంత్ర్యం అనంతరం మన భారతదేశ మొదటి ప్రధానిగా ఆయన మన దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. వారు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ , అడ్వకేట్ కిరణ్ కుమార్, వనపర్తి మండల అధ్యక్షుడు వెంకటనారాయణ , పెద్దమ్మందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్ , బాబా , జానకి రాముడు , రాములు , చంద్రశేఖర్ యాదవ్, దివాకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 4లక్షల ఎక్స్ గ్రేసియా

• ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోనిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందినసల్వాది చెన్నమ్మ భర్త రాముడు, అలాగే సల్వాది రాముడు తండ్రి చిన్నయ్య ఈ రెండు కుటుంబాలు నాగర్ కర్నూల్ లో నివాసం ఉంటూ, జీవనో పాధికోసం కూలి పనికి వెలుతూ జీవనం చేసేవారు. ఆదివారం రోజువారీగా తాడూరు మండలంలో కూలీ పని చేస్తుండగా, వర్షం గాలులకు మరణించడం జరిగింది. వీరి శవాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తుడైన బాధలు చంద్రశేఖర్ ,ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు జరుపగా ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుకు విషయం తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి వెళ్లి ఈ నిరుపేద దళిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లాకలెక్టర్‌తో మాట్లాడి చనిపోయిన ప్రతి ఒక్కొక్కరికి నాలుగు లక్షలరూపాయల ఎక్స్‌షన్ చెల్లించే విధంగా ప్రభుత్వ నుండి నాలుగు లక్షల రూపాయలు అందేలా సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ కు మంత్రి జూపల్లి సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట కవి గాయకుడు గాదరి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ నాగమ్మ కుర్మయ్య, నాగరాజు, ఎంపీటీసీ కాజా, పరుగులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే,మల్లురవి పరామర్శ

నవతెలంగాణ - తిమ్మాజిపేట



ఈదురు గాలులు అకాల వర్షానికి పిడుగు పడి వ్యక్తి మృతి చెందడంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి సోమవారం పరామర్శించారు. ఆదివారం మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటయ్య పిడుగు పడడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మల్లురవి గ్రామంలోని మృతుడు కుటుంబాన్ని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంఘటనకు గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం అందేలా కృషి చేస్తామని ఇరువురు నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సాయం అందజేశారు. అంతకు ముందు మారేపల్లి కాలనీ సమీపంలో ఈదురు గాలులకు కర్ణాకర్ రెడ్డికి చెందిన కోళ్ళ ఫారం పూర్తిగా నేలమట్టం కావడంతో బాధితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే కలనికి చెందిన రత్నారెడ్డి నరేష్ రెడ్డి మరికొందరి ఇళ్ల పైకప్పులు పడిపోయాయి. నరేష్ రెడ్డి కి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు తాసిల్దార్ జెకె మోహన్, విద్యుత్ ఏఈ సాయన్న గౌడులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ఆయా గ్రామాలకు వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, మలయ్యగౌడ్, వరుణ్, భాస్కర్ రెడ్డి, వివేక్ రెడ్డి, దోమ వెంకటేష్ ఎల్లారెడ్డి, భాస్కర్ గౌడ్, రవీందర్ రెడ్డి, శీను, రమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపానికి కలర్ వేయాలి

నవ తెలంగాణ- అచ్చంపేట



జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి పట్టణంలోని అమర వీరుల స్థూపానికి కలర్ వేయాలని, నిరంతరం లైట్ వెలిగే విధంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కాశన్న యాదవ్, మహబూబ్ అలీ లు సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు వినతి పత్రం ఇచ్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాగర్ కర్నూల్ రూరల్‌లో..

నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో 1989-90లో పదవ తరగతి విద్యనభ్యసించిన 110 మంది విద్యార్థులు ఒకే వేదిక పైకి చేరుకొని, దాదాపు 34 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుక్క జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అప్పటి ప్రధానోపాధ్యాయులు భగవంతు రెడ్డి హాజరయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులు, నాటి గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు లినిరంజన్, సుదర్శన్ గౌడ్, విష్ణుమూర్తి, పిచ్చయ్య విద్యార్థులుసురేష్, సలీం, అన్ జెమినీ సురేష్, రాంప్రసాద్, వినోద్, వెంకటేశ్వరరావు, కిషన్ రావు, బిల కంటి మధులకు కృతజ్ఞతలు తెలిపారు.పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1996-97బ్యాచ్ పూర్వ విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. వారు అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులతో గడిపిన మధుర క్షణాలను వారితో పంచుకుని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొరస్వామి, డి. లక్ష్మీరెడ్డి, వి రామిరెడ్డి, బి నాగేశ్వర్ రెడ్డి, బీసీ హాస్టల్ వార్డెన్ రాయల్ గౌడ్ , విద్యార్థులు చంద్రమౌళి, మల్లయ్య, ఎం సత్యనారాయణ, ఏ. దేవరాజు, మీనా, రేఖా రాణి, రజిత, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో మరణించిన రైతు రైతు కుటుంబానికి
11లక్షల నష్టపరిహారం అందించాలి

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ -తిమ్మాజిపేట



నాగర్ కర్నూల్ జిల్లాలో గురువారం సాయంకాలం ప్రకృతి సృష్టించిన అకాల వర్షాల బీభత్సానికి కొందరు రైతులకు ఆస్తినష్టం, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామంలో భీకరంగా వీచిన ఈదురు గాలులకు, కురిసిన వర్షాలకు పూర్తిగా నేలమట్టమైన కోళ్ల ఫారాలను, ఇండ్లను సోమవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. పిడుగుపాటుతో మరణించిన రైతు కుమ్మరి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కర్మ కార్యాల నిమిత్తం కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి సూచించిన విధ్వంసంలో మారేపల్లి గ్రామంలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని, అలాగే ఒక నిండు ప్రాణం పోవడం చాలా బాధాకరమని ఆవేదన చెందారు. మానవత దృక్పథంతో ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. తిమ్మాజీపేట మండలం ఎమ్మార్వో కు ఫోన్ చేసి నిపుణులతో కలిసి జరిగిన ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ప్రజాప్రతినిధులు,పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి నాయకులు వేణుగోపాల్ గౌడ్ ,వెంకటస్వామి, స్వామి, కొత్త వెంకటేష్ ,హుస్సేన్ దానం జగన్ ,రాజు, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి కళ్ల రాజు పరంధాములు గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, వెంకటయ్య మల్లేష్, హర్యానాయక్, పరశురాములు తదితరులు వున్నారు.

సైబర్ నెరాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని.. ఫోన్ లలో వాట్సాప్ లలో వచ్చే మెసేజీ లకు, లింకులకు, తప్పుడు సమాచారాలకు స్పందించరాదని ఊరుకొండ ఎస్సై వీరబాబు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలతో కలిసి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు లోన్లు ఇస్తామని ఆశపెట్టి తమ అకౌంట్ లో డబ్బులు డ్రా చేసుకుంటారని.. సైబర్ నేరగాళ్ల మెసేజులకు మోసపోవద్దని ఎస్సై తెలిపారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని.. తమ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లింకులు, గూగుల్ మెసేజ్ లు ఓపెన్ చేసి మోసపోద్దని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని.. మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వారి తల్లిదండ్రులకు కూడా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు చట్టం పైన.. సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫోన్ ల ద్వారా, అపరిచిత వ్యక్తుల ద్వారా ఏవైనా సమాచారం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్ కాంతి, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, ఊపాది కూలీలు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియ చేపట్టాలి

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్

నవతెలంగాణ కందనూలు

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్. సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ కసరత్తు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్, కుమార్ దీపక్, పాల్గొన్నారు. ఢిల్లీ లోని కేంద్ర ఎన్నికల ప్రధాన కార్యాల యం నుండి అన్ని రాష్ట్రాల రిటర్నింగ్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ... జూన్ 4న జరగబోయే ఎన్నికల లెక్కింపు కార్యక్రమాన్ని అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ ఆఫీసర్లను ఆదేశించారు. కౌంటింగ్‌లో ప్రతి అంశంలోనూ నిబంధనలను నిశితంగా పాటించాలని, కౌంటింగ్ హాల్‌లలో అన్ని చర్యలలో పారదర్శకంగా ఉండాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆర్‌ఓలను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఏర్పడే ఏవైనా సమస్యలను



నిర్వహించడంలో జాగ్రత్త వహించలాన్నారు. కౌంటింగ్ కోసం తగినంత సంఖ్యలో కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రౌండ్ల వారీగా ప్రకటనలు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్‌లోకి వీడియో కెమెరాలు, సెల్‌ఫోన్లు తీసుకురావడం నిషేధం. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత కల్పించాలి.

సకాలంలో రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : మంత్రి

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు రాష్ట ఎక్సైజ్ పురావస్తు సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల దగ్గర ధాన్యాన్ని వేగంగా సేకరించి రైతులకు కొనుగోలు చేసినటువంటి ధాన్యం యొక్క నగదును వెంటనే చెల్లించాలని ఆయన అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం వలన రైతులకు ఇబ్బంది కలగకుండా మరియు రైతులకు నష్టం వాటిల్లకుండా వడ్లను



సేకరించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో అధికారులు ఏమైనా నిర్లక్ష్యం వహిస్తున్నారా అని ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన రైతులకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, పెంట్లవెల్లి మండల మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామన్ గౌడ్, వంగ భాస్కర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు, మండల నాయకులు ఆవుట ఎర్ర శ్రీనివాసులు, మూలే కుమార్, రవి, వెంకటయ్య, నరేష్, గూడేమోని రవి,బాలరాజు,మురళి, రామకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం),బీఎస్పీ ధర్నా

నవతెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం తర్వాత ఏర్పడిన ప్రకృతి బీభత్సానికి, అకాల వర్షాల పిడుగుపాటులకు ఒకేసారి ఏడు మంది ప్రాణాలు కోల్పోయారు. ఈదురుగాలులు అకాల వర్షాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం), బీఎస్పీ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రాణాలు పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్ట పాదాలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు వాడిన కుటుంబాలతో



కలిసి ధర్నా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో నష్టపరిహారం అందించాలని, దహన సంస్కారాలకు తక్షణ సహాయం కింద ఖర్చులకు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే జిల్లా కలెక్టర్ బాధితులను ఆదుకోవాలన్నారు. చనిపోయిన కుటుంబాలను రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా ఎమ్మెల్యేలు ఆదుకొని అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీత, దేశ నాయక్, జిల్లా నాయకులు అశోక్, శ్రీనివాస్, తారా సింగ్, డీఎస్పీ రాష్ట్ర నాయకులు రామచందర్, రామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారించాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ కందనూలు

జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలులో కూలీలకు పనిముట్లు , వేసవి అలవెన్స్, పని ప్రదేశంలో కనీస వసతులు, రోజుకు 600 రూపాయలు కూలీలకు కూలీ డబ్బులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో కూలీలుధర్నా నిర్వహించి కలెక్టరు కార్యాలయంలో వివిధ సమస్యలతో కూడిన మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమై ఇప్పటికి 18 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని కూలీలకు చట్టంలో పేర్కొన్న విధంగా పనిముట్లు పార ,గడపార ,తట్టలు ఇవ్వడం లేదని ఇవ్వాలని డిమాండు చేశారు. సంఘంఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ మాట్లాడుతూ పని ప్రదేశంలో త్రాగునీరు ఎండ



నుండి రక్షణకు టెంటు చిన్నపాటి ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్లు సమకూర్చాలని చట్టం నిర్దేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కూలీలకు సమకూర్చడం లేదన్నారు. కొలతలు సకాలంలో చేయడం లేదు. 150 మందిని ఒక గ్రూప్ చేయడం వల్ల పనిచేసిన వారికి సరైన వేతనం పడటం లేదన్నారు. ప్రతి వారం కూలీలకు పేస్లిప్పులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ జిల్లాలో ఎక్కడ కూడా సకాలంలో కూలీలకు పే స్లిప్పులు అందజేయడం లేదన్నారు .గతంలో ఎండ తీవ్రత వల్ల నాలుగు నెలలకు కూలీలకు చేసిన పనికి అదనంగా 30శాతం డబ్బులను కలిపి ఇచ్చే విధానాన్ని కూడా రద్దు చేయడం వల్ల కూలీలకు శ్రమకు తగ్గ కూలీ డబ్బులు అందడం లేదన్నారు. కావున గతంలో అవలంబించిన విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్ర మానికి మద్దతుగా ప్రజా సంఘాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిపర్వతాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత అంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి సీనియర్ మెట్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ భాస్కర్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ,ఉపాధ్యక్షులు లాలు గౌడ్, అర్చన,కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అశోక్ కిరణ్ శ్రీను, మహిళలు కూలీలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ఉప్పునుంతల : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని,రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి గద్వాల సునీత, ఎస్సై లెనిన్ సూచించారు. మండల కేంద్రంలో సోమవారం తనకిలు నిర్వహించారు. పలు షాపులలో సీడ్స్ ప్యాకెట్లను, ఎరువులను ఆకస్మికంగా తన కీలు నిర్వహించారు. సీడ్స్ ఫర్టిలైజర్ యజమానులతో మాట్లాడుతూ విత్తన ఎరువుల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే సరఫరా చేయాలని, నకిలీ విత్తనాలు విక్రయించిన లైసెన్సును రద్దు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రికార్డులు అన్ని నిత్యం సక్రమంగా నిర్వహించాలని రైతులకు తప్పనిసరిగా రసీదు ఇచ్చి వారి సంతకాలు తీసుకుంటూ స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డులను సక్రమంగా కనిపించేలా ప్రదర్శించాలని వారు తెలిపారు. గ్రామాల్లో లైసెన్స్ లేకుండా విత్తనాలు



ఉప్పునుంతలలో..

అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి వివరాలు తమకు అగ్రికల్చర్ అధికారి ఏవో ఫోన్ నెంబర్ 7288894375, ఎస్సై లెనిన్ ఫోన్ నెంబర్ 8712657738 కి తెలియజేయాలని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే తమ దృష్టికి సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



ఊరుకొండలో..

ఊరుకొండ : ఊరుకొండ మండలంలో ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని శోభారాణి హెచ్చరించారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంతోపాటు మాదారం గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఎస్సై వీరబాబు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి పరిశీలించారు. మాదారం గ్రామంలో గల ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించి నకిలీ విత్తనాలు.. నకిలీ ఎరువులు.. నకిలీ మందులు విక్రయించినట్లయితే దుకాణ యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఏవో వెంట ఎస్సై వీరబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నాగర్ కర్నూల్ రూరల్ : నాగర్ కర్నూల్ మండలంలోని విత్తన ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లు అందరికీ నాగర్ కర్నూల్ డివిజన్ సహాయ సంచాలకులు రమేష్ బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి నర్మదా నిర్వహించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు అమ్మకాల్లో పాటించవలసిన గమనికలు అదే విధంగా, ఎలాంటి నకిలీ విత్తనాలు అమ్మకాలు చేయకుండా సూచనలు ఇచ్చారు.వ్యవసాయ శాఖ నుండి లైసెన్స్ పొందినటువంటి డీలర్ దగ్గర నుంచి మాత్రమే విత్తనాలు కొనాల్సిందిగా, కచ్చితంగా రసీదును పొందాలని కోరారు.



నాగర్ కర్నూల్ రూరల్‌లో..

రిజర్వ్‌ఫారెస్ట్ కోరి ఏరియాలోని గ్రామాల కుటుంబాలకు సదుపాయాలు కల్పించాలి.

– జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశం

నవతెలంగాణ కందనూలు



జిల్లా కలెక్టరేట్ భవనంలోని విడియో కాన్ఫరెన్స్ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో గల సార్లపల్లి, కుడిచింతల బైలు,కొల్లం పెంట, కొమ్మన్ పెంట గ్రామాలను పెద్దకోత్త పల్లి సమీపంలోకి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గల గ్రామాలైన సార్లపల్లి కొల్లంపెంట కుడిచింతల బైలు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తమ గ్రామాలను జాతీయ పులుల సంరక్షణ అథారిటీ వారికి అప్పగించడం, ఆ గ్రామాల ప్రజల పునరావాసం కొరకు ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన నష్టపరిహారం డబ్బురూపకంలో మరియు భూమి రూపకంలో అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెవిన్యూ భూమి అందుబాటులోకి లేకపోవడంతో భాచారం అటవీ ప్రాంతంలో నీ భూమి వారికి అప్పగించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు, ఫ్యామిలీని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని ఒక ఫ్యామిలీకి 15 లక్షల నష్టపరిహారం ఇవ్వనున్నట్లు, భూమి కావాలనుకున్న వారికి భూమిని ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రం కోసం కేటాయించిన ప్రాంతా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అందుకు కావలసిన నిధులు అటవీ శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు . గ్రామ ప్రజల ప్రతిపాదనలను కలెక్టర్ సానుకూలంగా విన్నారు . అనంతరం సంబంధిత శాఖ అధికారులకు వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి స్వచ్ఛందంగా తమ గ్రామాలను అప్పజెప్పిన ప్రజలకు వాళ్లకు అవసరమైన ఇళ్లను భూములను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు కుమార్ దీపక్, సీతారామారావు, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు

నవతెలంగాణ నాగర్ కర్నూల్



జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్పీ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా లోని పలు ప్రాంతాల నుండి వచ్చిన తొమ్మిది మంది ఫిర్యాదులు తమ ఫిర్యాదులను కార్యక్రమ సెక్షన్ కు అందజేశారు. అనంతరం ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ వారిని ఆదేశించారు.

మృతుని కుటుంబాన్నిపరామర్శించిన ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో పిడుగుపాటుకు మృతి చెందిన డి లక్ష్మణ్(12) కుటుంబాన్ని ప్రజా ప్రతినిధులు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కె రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లు రవి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక సహాయాలను వచ్చే విధంగా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య, ఎంపిటిసి విజయలక్ష్మి, ప్రకాష్, బాల గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామాలల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలి:ఎంపీడీవో

నవతెలంగాణ- తెలకపల్లి

గ్రామాలలో త్రాగునీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు సోమవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, గోలగుండం, లక్నారం తదితర గ్రామాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలల్లో తాగునీటి, పారిశుధ్య పనుల సమస్యలు లేకుండా చూడవలసినదిగా పంచాయతీ కార్యదర్శుల కు సూచించారు.గౌరెడ్డిపల్లి గ్రామంలో మెయిన్ రోడ్ పై చాలా ఏళ్ళనాటి వేపచ్చేట్టు మరియు దిరిసినం చెట్టు ఎండిపోయి కూలిపోయి ప్రాణనష్టం జరిగే అవకాశం వున్నదని గ్రామస్తులు తెలుపగా గ్రామ ప్రత్యేక అధికారి వెంటనే పరిశీలించడం, తగిన చర్యలకు పంచాయతీ కార్యదర్శి ని సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

నవతెలంగాణ బిజినేపల్లి

మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి మండలం లోని వివిధ విత్తనాల దుకాణాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అడిషనల్ ఆగ్రో రైతు సేవా కేంద్రం, బిజినాపల్లి,.మహేశ్వర్ రెడ్డి షాప్ ని తనిఖీ చేశారు.మండల వ్యవసాయ అధికారి తెలిపారు

నర్సరీలను తనిఖీ

నవతెలంగాణ- బిజినేపల్లి



జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు మండల అభివృద్ధి అధికారి జి కథలప్ప పాలెం మరియు వట్టెం గ్రామ పంచాయతీ నర్సరీలను సందర్శించారు. నర్సరీ లలో షిఫ్టింగ్‌గ్రేడింగ్ విధిగా క్రమానుగతంగా నిర్వహించాలని కలుపు మొక్కలను తొలగించాలని వర్షాకాలం సీజన్ వరకు ప్లాంటేషన్ కొరకు మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో పాలెం, వట్టెం గ్రామపంచాయతీ కార్యదర్శులు బీరయ్య మల్లేశం, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సవ బాధితులను ఆదుకోవాలి

నవ తెలంగాణ కందనూలు

చేశారు నిన్న రాత్రి కురిసిన గాలి వానలో చనిపోయిన కుటుంబాలను గాయపడిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని బీసీ సంఘం నాయకులు కుంభం మల్లేష్ గౌడ్. డిమాండ్ చేశారు. పరామర్శించి ఉదాసీనతో వదిలేయడం సరైన విధానం కాదన్నారు. పరామర్శించడం వదిలివేయడం తప్ప నాయకులనుంచి ఏమాత్రం ఆర్థిక సహాయం చేతకావడం లేదన్నారు. ప్రభుత్వపరంగా వీరికి ఆర్థిక సహాయం చేసి వీరి కుటుంబాలలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వీరి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కుంభం మల్లేష్ గౌడ్. కొత్ర శ్రీనివాసులు నిరంజన్ యాదవ్ . రవీందర్ గౌడ్. వెంకటేశ్వర్లు. సుధాకర్ గౌడ్, తిరుపతయ్య.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై చర్యలు చేపట్టాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసు కున్నారు. ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకొని, నివేదికను అందజేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, గొడవలకు సంబందించి నాలుగు, ప్లాట్ కబ్జాకు సంబంధించి మూడు, పైపు లైన్ ధ్వంసం కు సంబంధించి ఒకటి, భార్య భర్తల గొడవకు సంబంధించి ఒకటి, మినుములు కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వడం లేదని ఒకటి, ఇతర అంశాలకు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ - ఇటిక్యాల

తమకు తెలియకుండానే భూమి అన్యాక్రాంతమైందని, తమ భూమి తమకే కావాలంటూ ఎర్రవల్లి మండలంలోని శాసనూలు గ్రామంలో రైతులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. గత 80 సంవత్సరాల క్రితం నుంచి 200 సర్వే నంబర్ గల భూమిలో తాము తమ వారసులమే శిస్తు ఉన్నా. కానీ మరొక వ్యక్తిపై తమ 5.10 గుంటల భూమిని ఎలాంటి అనుమతులు లేకుండా, అలాగే పట్టాదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండగా తమ భూమిని అక్రమంగా అతడు పై ఖాతా మార్పు చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. తమ పొలాన్ని ఆన్‌లైన్‌లో చూసుకుంటే వారి పేరు వస్తుంది.... కాబట్టి తమకు అన్యాయం జరిగిందంటూ మా భూమి మాకు కావాలంటూ జోగులాంబ జిల్లా కలెక్టర్‌కు శాసనూలు గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రం అందజేశారు.

సివిల్ ఫిర్యాదులను..
కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ - నారాయణపేట

సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బాధితుల నుంచి భూ తగాదాలకు సంబంధించి 5 ఫిర్యాదులు, కుటుంబ గొడవలు 2, డబ్బులకు సంబంధించి ఒకటి మొత్తం 8 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించు కోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. బాధితులు తీసుకొ వచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా పోలీసులు విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

పేటలో ఆకస్మిక తనిఖీ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లోని ఎస్బీఐ బ్యాంకు పరిసరాల్లో సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బ్యాంకు దగ్గర మార్చు వేసి దొంగతనాలు చేస్తున్న వారిని గుర్తించేందుకు, బ్యాంకు నుంచి ఎక్కువ డబ్బులు విత్ డ్రా చేసుకొని వెళుతున్న వారిని బ్యాంకు వెలుపల ఉండి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించేందుకు తనిఖీ చేశారు. అనుమానం ఉన్న వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు చేయడం జరిగిందని సీఐ శివశంకర్ తెలిపారు. బ్యాంకు లోపల సెక్యూరిటీ సిబంది నిరంతరం బ్యాంకుకు వచ్చిపోయే కస్టమర్ల పై నిఘా ఉంచాలని, ఎవరిపైనా అనుమానం ఉంటే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. బ్యాంకుల పరిసరాలలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు లావాదేవీలకు వచ్చే కస్టమర్లు డబ్బులు తీసుకువచ్చి డిపాజిట్ చేసి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చుట్టుపక్కల గమనిస్తూ అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని కస్టమర్లకు సూచించారు.

తాగునీట ఎద్దడిని తీర్చాలని వినతి



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గత కొన్ని నెలల నుంచి నీటి ఎద్దడి నెలకొందని, తాగునీటి ఎద్దడిని తీర్చాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ సోమవారం మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతి పత్రం సమర్పించారు. మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు శ్రీనగర్ కాలనీ ప్రజలకు తాగు నీటి కొరత తీర్చేందుకు మిషన్ భగీరథ పైప్ లైన్ వేయించడం జరిగిందని, క్రమం తప్పకుండా వచ్చే తాగునీరు గత 6నెలల నుంచి నిలిచి పోయిందని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు పైప్ లైన్ మరమ్మతులు చేయించి నీటి ఎద్దడి నివారించేందుకు కృషి చేయాలని కోరారు.

రోడ్డుపైనే మురుగు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 9వ వార్డు రాఘవేంద్ర కాలనీ రాయచూరుకు వెళ్లే మెయిన్ రోడ్డులో దుకాణదారులు డ్రైనేజీపై దుకాణం నిర్మించడంతో మురుగునీరు నిలిచి రోడ్డుపై పారుతున్నదని కాలనీ వాసులు ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ తతంగం నడుస్తున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై మురుగునీరుపారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పాదచారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి మురుగునీరు వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

రిటైర్డ్ విద్యుత్ లైన్‌మెన్ మృతి

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ విద్యుత్ లైన్‌మెన్ ఎండీ రఫీ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకటస్వామిగౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోదర భావంతో అందరితో మంచిగా ఉండి కింద స్థాయి నుంచి పై స్థాయి వరకు స్వయంకృషితో ఎదిగారని అన్నారు. కుల,మత భేద వర్గ విచక్షణ లేకుండా సమ భావనతో మాచర్ల గ్రామంతో పాటు గట్టు మండలంలోని రైతులు, ప్రజలతో కలిసి మెలిసి ఉంటూ ఏ ఒక్కరినీ మనసు నొప్పించకుండగా జీవించిన వ్యక్తి రఫీ అని అన్నారు. కరెంట్ విషయంలో ఏ చిన్నపనైన ఏ సమయంలో అయినా చెప్పితే చాలు వచ్చి పని చేసే వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ బత్తలయ్య, కురువ నరసింహులు , చాకలి తిమ్మప్ప , సాకలీలకు శంకర్, రమణ గౌడ్ , కురువ కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై..అవగాహన పెంచుకోవాలి : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది అవగాహన పెంచుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు 2023 అమల్లోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలని పేర్కొన్నారు.అందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూప కల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భార తీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్





సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలు రాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధా నాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధ వంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని, చేయాల్సి ఉంటుందని సూచించారు. జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్‌ల వారీగా నెల రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐ లు శ్రీనివాసులు, బాగ్య లక్ష్మి రెడ్డి, మురళీ, రమ్ లాల్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంపీపీ

నవతెలంగాణ - ఉండవల్లి



పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అందుబాటులో ఉండాలని ఎంపీపీ బిసమ్మ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బిసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు చేస్తామంటారు చేయడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కశిల గ్రామంలో నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున హరితహారం కింద మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో జబ్బార్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో స్థానికంగా ఉండి చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత , వీధిలైట్లు, నీరు తదితర సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆర్డీ ఎస్ ద్వారా డీ- 38 వరకు సాగు నీరందించాలని రైతులు కోరారు. ఉపాధి పనుల ద్వారా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలన్నారు. సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పర్యవేక్షించి పరిష్కరించాలని ఎంపీటీసీలు కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా గ్రామాల్లో పర్యవేక్షించి ఈగలు, దోమల వ్యాప్తి చెందకుండా చూడాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఎన్నికల నిబంధనల మేరకు.. కోడు అమలులో ఉండడంతో పనులు చేపట్టేందుకు సమస్యగా మారిందని అమ్మ ఆదర్శ పాఠశాలలను పనులు మౌలిక వసతులు కల్పనకు జపం జరుగుతుందని పేర్కొన్నారు. రేషన్ దుకాణాలకు సన్నబియ్యం పంపిణీ జరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. వీలైనంత త్వరలో కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్లో ఉండేందుకు ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ పరిధిలో ఏడు అంశాల పైన రిజిస్టర్ నమోదు చేయాలని, అందుకు బాధ్యులు పంచాయతీ కార్యదర్శులు అని ఆర్‌డబ్ల్యూఎస్ ,మిషన్ భగీరథ ఏ ఈ ఈ షర్ఫు తెలిపారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేవన, ఎంపీటీసీలు , ఆయా శాఖల అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు రోజుకు ఆరొందలు చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ. నరసింహ

నవతెలంగాణ - అలంపూర్



ఉపాధి కూలీలకు రోజుకు ఆరొందలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేవల్లె దేవదాసు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ. నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కూలీలతో మాటాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీ లకు రోజుకు ఆరు వందలు చెల్లించాలన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని, వారికి పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా పని చేసిన రోజుకు కనీసం రూ.200 రూపాయలు కూడా కూలీలకు రావడం లేదని అన్నారు. మండు వేసవిలో పని చేస్తున్న హెల్త్ చెకప్ చేయడం లేదని, డాక్టర్లు పని ప్రదేశానికి రావడం లేదని, క్యూబిక్ మీటర్ల కొలతలు లేకుండా కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తొలగించాలని శత విధాలుగా ప్రయత్నాలు చేస్తోందని, అందులో భాగంగా ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో సగానికి సగం తగ్గించడం జరుగుతోందని, ప్రభుత్వమే ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండు చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలను సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

నెట్‌బాల్ జట్ల ఎంపిక

నవ తెలంగాణ - ధన్వాడ



మే 31 నుం జూన్ 1 వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(జీసీపీఈ)లో జరిగే 7. వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల, మహిళల నెట్ బాల్ పోటీలలో పాల్గొనే నారాయణపేట జిల్లా జట్లను ఎంపికను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ధన్వాడలో నిర్వహించారు. ఈ ఎంపికలకు 50 పురుష 20 మహిళ క్రీడాకారులు పాల్గొన్నట్లు జిల్లా నెట్ బాల్ సంఘం ప్రతినిధులు డా. రామ్మోహన్ గౌడ్ అంజత్ తెలిపారు. ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడల, యువజన అధికారి శెట్టి వెంకటేష్, కుంఫూ మాస్టర్ గౌని శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల నెట్ బాల్ సంఘం సభ్యులు సుదర్శన్ గౌడ్ ,ఆనంద్ గౌడ్, పీఈటీలు తిరుమలేష్ , బాలరాజు , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ..
నెహ్రూకు ఘన నివాళి

మక్తల్ : భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. రేవంత్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్‌రెడ్డి , పట్నం మహేందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ అలం పూర్ శాసనసభ్యులు సంపత్ కుమార్, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, రవి కుమార్ యాదవ్, కావాలి హరి చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బీ.ఆర్ అంబేద్కర్
మొదటి సెమిస్టర్ పరీక్షలు

నవ తెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభం కానునట్లు స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

విధిగా రశీదు పొందాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి భక్తవత్సలం



గట్టు : విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు విధిగా రశీదు పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి భక్తవత్సలం రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని బోయలగూడెం గ్రామంలో విత్తన కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఈ భక్తవత్సలం హాజరై మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా లూజు విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. అలాగే రైతులు విత్తనాల కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్ , బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి : ఎంపీడీవో



నవ తెలంగాణ - ఊట్కూర్

అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న మరమ్మ తుల పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపీడీవో ధనంజయ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దజట్రం, అవుసలోనివల్లి గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధురిమ భవిత తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ కళలకు నిలయాలు
బాల కేంద్రాలు

- శకుంతల ఆత్మరాం

నవతెలంగాణ - నారాయణపేట

భారతీయ సంస్కృతి సాంప్రదాయ కళలకు నిలయాలు బాలకేంద్రాలని లయన్స్ క్లబ్ డిస్టిక్ చీప్ కో- ఆర్డినేటర్ శకుంతల ఆత్మరాం హెడ్డే దంపతులు అన్నారు. సోమావారం బాలకేంద్రంలో వివిధ కళాంశాలలో శిక్షణ పొందుతున్న 60 మంది చిన్నారులకు పరీక్ష ప్యాడ్ లతో పాటు స్నాక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కనుమరుగవుతున్న కళలకు బాల కేంద్రాలు జీవం పోస్తున్నాయని నృత్య, సంగీతం, తబలా, గాత్రం, సితార్, చిత్రాలేఖనం లో 60మంది చిన్నారులు శిక్షణ పొందడం అభినంద నీయమని అ న్నారు. కార్యక్రమంలో బాలకేంద్రం సూపరిం టెండెంట్ మహిపాల్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

